బాల వికాస కార్యక్రమాలు ఆదర్శం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

కాజీపేట, సెప్టెంబర్ 20 : సమాజంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు బాల వికాస వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వాలకే ఆదర్శంగా నిలుస్తున్నదని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఫాతిమా నగర్‌లోని బాల వికాస ట్రైనింగ్ సెంటర్‌లో విశ్వక్ యువ కేంద్రం, న్యూఢిల్లీ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను శుక్రవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రస్తుతం స్వచ్ఛంద సంస్థల సీఎస్ఆర్ నిధులు దేశ అభ్యున్నతికి ఎంతో కీలకమన్నారు. బాల వికాస శుద్ధ తాగునీటి విప్లవానికి నాంది పలికి ఎన్నో గ్రామాల్లో ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. అంతకు ముందు బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసే స్వచ్ఛంద సంస్థలకు సీఎస్ఆర్ నిధులను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బాల వికాస డైరెక్టర్ సునీతారెడ్డి, రమ, శివరాం, ఆశాలత పాల్గొన్నారు.

హనుమకొండ బస్‌స్టేషన్‌లో కర్టసీ డే

ప్రయాణికులకు గులాబీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఎం

ప్రయాణికులకు గులాబీలు అందజేస్తున్న ఆర్ఎం విజయభాను

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 20 : కర్టసీ డే సందర్భంగా హనుమకొండ బస్ స్టేషన్‌లో ఆర్ఎం విజయభాను ప్రయాణికులతో ముచ్చటించారు. బస్సు ప్రయాణికులకు పుష్పాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది, ప్రయాణికుల మధ్య ఆత్మీయతను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. డిప్యూటీ ఆర్ఎం(ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు, హనుమకొండ డిపో మేనేజర్ ధరంసింగ్ పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 20 : ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(వోపా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పురస్కారాలకు పదో తరగతిలో ఉత్తీర్ణులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని వోపా అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజారావు తెలిపారు. హనుమకొండ రెడ్డికాలనీలోని అసోసియేషన్ ఆఫీస్‌లో ఆయన మాట్లాడుతూ ప్రతిభా పురస్కారంతో పాటు నగదు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సీ మెమో, కులం, కండక్ట్ సర్టిఫికెట్ కాపీ జతచేసి గడువులోగా పంపాలని సూచించారు. వివరాలకు 9440313745, 9390121399, 9550151292 నంబర్లరో సంప్రదించాలన్నారు. సమావేశంలో ప్రతిభా పురస్కారాల కన్వీనర్ పొడిచెట్టి విష్ణు వర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి, కోశాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వామ్యం కావాలి : డీఆర్డీవో

మల్లికుదుర్లలో పరిశీలిస్తున్న డీఆర్డీవో నాగపద్మజ

వేలేరు, సెప్టెంబర్ 20 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని డీఆర్డీవో నాగపద్మజ అన్నారు. శుక్రవారం వేలేరు, మల్లికుదుర్ల గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలను ఎంపీడీవో లక్ష్మీప్రసన్నతో కలిసి ఆమె పరిశీలించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో విమల, ఏపీవో విజయ, జీపీ సెక్రటరీలు రవికుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

షమీమా, రేష్మా, సిద్దిక్‌అహ్మద్

శాయంపేట, సెప్టెంబర్ 20 : మండలంలోని నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మాధవి, పీడీ తరంగిణి శుక్రవారం తెలిపారు. సాఫ్ట్‌బాల్ జూనియర్ విభాగంలో టెన్త్ విద్యార్థులు ఎస్‌కే సిద్దిక్ అహ్మద్, ఎండీ షమీమా, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్‌డీ రేష్మా ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరిని హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు చిన్నేశ్వర్, సునీత, సుధాకర్, మనోహర్‌రావు, కవిత, రవికాంత్, రేఖ, శంకర్ అభినందించారు.

ఎస్‌జీఎఫ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 20 : మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలకు మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాలలో క్రీడాకారుల ఎంపిక శుక్రవారం జరిగింది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో అండర్-14, 17 బాలబాలికలకు ఎంపిక నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాముడు, పీడీ ధనలక్ష్మి, పీఈటీలు సుధాకర్, ప్రేమ్ ప్రసాద్‌రావు, స్వరూప, శ్రీకాంత్, తిరుపతి, పూర్ణిమ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All-

PLOT FOR SALE

★ హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED

★ We are Hiring PHARMACIST (B.Pharmacy/M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must.Receptionist with 1Year experience(Min)Anaesthesia Technician with 2 Year experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: 7337222096.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జీపీల నిర్వహణ భారంగా మారింది

- వెంటనే నిధులు విడుదల చేయాలి
- పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అశోక్
- జిల్లా వ్యాప్తంగా వినతి పత్రాల అందజేత

ఐనవోలు : ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఐనవోలు/కమలాపూర్/ ఆత్మకూరు/ దామెర, సెప్టెంబర్ 20 : గ్రామ పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణ భారంగా మారిందని తెలంగాణ పంచాయతీ సెక్రటరీల ఫోరం జిల్లా అధ్యక్షుడు జనగాని అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఐనవోలు మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ కలిసి శుక్రవారం ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, ఎంపీవో గోపు రఘుపతిరెడ్డికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పంచాయతీల్లో పనిచేస్తున్న ఒక్క కార్యదర్శులు మాత్రమే తమ జీతాల నుంచి జీపీల అత్యవసర పనులకు ఖర్చు చేయాల్సి వస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం, రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకొని వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు రాజ్‌కుమార్, లక్ష్మణ్, ఆసిఫ్, రఘురాం, మాలతి, రవీందర్, రవికుమార్, వేణు, రాకేశ్, నిర్మల్‌కుమార్, కిశోర్, అనురాధ పాల్గొన్నారు. అలాగే, పంచాయతీలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కమలాపూర్ మండల కార్యదర్శుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీవో రవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు వినీల్‌రెడ్డి, శ్రీనివాస్, సాగర్‌రెడ్డి, చైతన్య, రమణారెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే, ఆత్మకూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. రాయకంటి రాజు, సంపూర్ణ, క్రాంతికుమార్, సతీశ్, సృజన, కల్యాణి, రవికుమార్, అనూష, జితేందర్, అరుణ పాల్గొన్నారు. దామెర మండలంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇంజపెల్లి నరేశ్ ఆధ్వర్యంలో ఎంపీవో రంగాచారికి వినతిపత్రం అందజేశారు. ఫోరం మండల అధ్యక్షుడు అర్షం శ్రీనివాస్, పరకాల డివిజన్ అధ్యక్షుడు మనోహర్, కార్యదర్శులు వేణుమాధవ్, సరళ, సిరి, వెన్నెల, కవిత, రజిత, సందీప్, మనిదీప్, ధర్మారెడ్డి, రామ్మూర్తి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

ఆత్మకూరు, సెప్టెంబర్ 20 : ఆత్మకూరుకు చెందిన యువకుడిపై శుక్రవారం పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఈ నెల 16న వినాయకుని నిమజ్జనం జరుగుతుండగా ఓ బాలికను మండల కేంద్రానికి చెందిన కోల రాకేశ్ మాయ మాటలు చెప్పి ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని వెళ్లాడన్నారు. గుట్టపైకి తీసుకెళ్లి పెండ్లి చేసుకున్నాడన్నారు. ఆ బాలిక అతడి తండ్రికి ఫోన్ చేయగా, అక్కడికి వెళ్లి ఇంటికి తీసుకువెళ్లాడన్నారు. అమ్మాయి తండ్రి ఫిర్యాదు మేరకు కోల రాకేశ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

శాయంపేట, సెప్టెంబర్ 20 : మండలంలోని పత్తిపాక గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుపై పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇద్దరిని విచారించారు. పత్తిపాక గ్రామానికి చెందిన దైనంపల్లి మల్లికార్జున్ 2021లో భూమి కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో చల్లా సాంబరెడ్డి, చల్లా భాస్కర్‌రెడ్డి భూమి కొన్న మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి హద్దులను పీకేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను మల్లికార్జున్ ఆశ్రయించగా ఇద్దరిపై అట్రాసిటీ కేసు నమోదు నమోదు చేశారు. సీఐ రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్‌కుమార్ ఉన్నారు.

అక్రమ వెంచర్‌కు నోటీసులు

దామెర, సెప్టెంబర్ 20 : మండల కేంద్రం సమీపంలో అక్రమంగా వెలసిన వెంచర్ యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీవో రంగాచారి శుక్రవారం తెలిపారు. ఆరెపల్లి ప్రతిమ క్యాన్సర్ ఆస్పత్రి నుంచి దామెరకు వెళ్లే మార్గంలో రెండు నెలల క్రితం ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓ వ్యక్తి అక్రమంగా వెంచర్‌ను ఏర్పాటు చేశాడు. వెంచర్‌లో మట్టి రోడ్లను వేశాడు. ప్లాట్లకు హద్దురాళ్లను ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు విక్రయిస్తున్నాడు. దీంతో నోటీసులను జారీ చేశామని, వెంచర్‌కు కుడా, గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు లేవన్నారు.

గ్రానైట్ క్వారీలపై విచారణ

కమలాపూర్, సెప్టెంబర్ 20 : మండలంలోని గుండేడు, వంగపల్లి గ్రామాల మధ్య నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీలపై మైనింగ్, రెవెన్యూ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. గ్రానైట్ వ్యాపారులు అనుమతి తీసుకున్నదానికంటే అదనంగా భూములను కబ్జా చేసి గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాలపూరి కనుకరత్నం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా గ్రానైట్ వ్యాపారులు వాగు, పొలాలకు నీళ్లు వెళ్లే కాల్వలు, రహదారులను ఆక్రమించి ఇష్టానుసారంగా గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నట్లు ఫిర్యాదు చేయడంతో మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా గ్రానైట్ క్వారీల వద్దకు వెళ్లి సర్వే చేపట్టారు.

నేడు హనుమకొండలో విద్యుత్ సరఫరా నిలిపివేత

హనుమకొండ, సెప్టెంబర్ 20 : హనుమకొండ టౌన్‌లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని గోపాల్‌పూర్, కేయూసీ, యాదవనగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి 10.30 వరకు, కలెక్టరేట్ సబ్‌స్టేషన్‌లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, వెస్ట్‌సిటీ, మడికొండ, టేకులగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలో 9 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. 11 కేవీ ఎక్సైజ్ కాలనీ ఫీడర్ మరమ్మతు వల్ల ఉదయం 10 నుంచి 12గంటల వరకు టీచర్స్ కాలనీ, ప్రశాంత్‌నగర్‌లో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు పీఏసీఎస్ ఇన్‌చార్జీ చైర్మన్‌గా ప్రభాకర్‌గౌడ్

ఆత్మకూరు, సెప్టెంబర్ 20 : ఆత్మకూరు పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా గూడెప్పాడ్ గ్రామానికి చెందిన జనగాం ప్రభాకర్‌గౌడ్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల రవీందర్ సస్పెండ్ కావడంతో వైస్ చైర్మన్ ప్రభాకర్‌గౌడ్‌కు ఇన్‌చార్జి చైర్మన్ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా సహకార అధికారి నీరజ ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లు నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ, రేవూరి జైపాల్‌రెడ్డి, బూర రాజేందర్, దుగ్యాల శ్రీను, పుష్ప, లక్ష్మి, సీఈవో పోరెడ్డి ఓం ప్రకాశ్‌రెడ్డి ప్రభాకర్‌గౌడ్‌ను సన్మానించారు.

కనీస వేతనాలు అందించాలి

పరకాల, సెప్టెంబర్ 20 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అందించాలని మున్సిపాలిటీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ నర్సింహకు వినతిపత్రం అందించారు. కార్మికులకు 2వ పీఆర్సీ ప్రకారం రూ.26వేల కనీస వేతనం అందించాలన్నారు. బయ్య కృష్ణంరాజు, దుప్పటి సుమంజయ్ బాబు, ప్రశాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీపై డీపీఆర్ రూపొందించాలి

మేయర్ గుండు సుధారాణి

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వరంగల్, సెప్టెంబర్ 20 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ, వరద నీటి పారుదల వ్యవస్థపై డీపీఆర్‌లు రూపొందించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం డీపీఆర్ రూపొందించేందుకు కన్సల్టెన్సీని ఆహ్వానించామన్నారు. త్వరలోనే ఉన్నతాధికారులు, స్టేక్ హోల్డర్స్‌లను భాగస్వామ్యం చేస్తూ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుపై ఎన్‌పీడీసీఎల్, ఆర్అండ్‌బీ, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, ట్రాఫిక్ పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, ఎన్ఐటీలకు చెందిన అధికారులు ప్రాథమికంగా వారి అభిప్రాయాలు వెల్లడించారు. బెంగళూరుకు చెందిన శుభ్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నగరంలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సర్వే అంశాలను వివరించారు. సమావేశంలో సీజీఎం ఆపరేషన్స్ కిషన్, కుడా సీపీవో అజిత్‌రెడ్డి, సీఎంహెచ్‌వో రాజేశ్, బల్దియా కార్యదర్శి విజయలక్ష్మి, ఇన్‌చార్జి ఎస్ఈ రాజయ్య, ఇన్‌చార్జీ సీపీ రవీంద్ర రాధేకర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, పీసీబీ ఈఈ సునీత, ఆర్అండ్‌బీ ఈఈ సురేశ్‌బాబు పాల్గొన్నారు.

కుడా అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి

భద్రకాళీ ఆలయ మాడ వీధుల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, అధికారులు

వరంగల్,సెప్టెంబర్ 20 : కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పద్మాక్షి ఆలయానికి వెళ్లే అప్రోచ్ రోడ్డు, సరిగమ పార్కు, భద్రకాళీ బండ్, మ్యూజికల్ గార్డెన్, భద్రకాళీ ఆలయ మాడ వీధుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతం మాట్లాడుతూ.. నగరాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడంలో కుడా తన వంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు, ఏఈ సిద్ధార్థ నాయక్, భద్రకాళీ అలయ ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకులు శేషు పాల్గొన్నారు.

బాధిత రైతులకు న్యాయం చేయాలి..

ఇన్నర్ రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కుడా చైర్మన్‌ను కోరారు. ఆరెపల్లి, పైడిపల్లికి చెందిన రైతులు కుడా కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.

సమాధులను కూల్చారని గొంతు కోసుకున్న యువకుడు

పెద్దమ్మగడ్డ జంక్షన్ వద్ద ఉద్రిక్తత

పెద్దమ్మగడ్డ జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న స్థానికులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 20 : తన కుటుంబ సభ్యుల సమాధులను కూల్చివేయడంతో భావోద్వేగానికి గురైన యువకుడు బ్లేడ్‌తో మెడ కోసుకోవడం ఉద్రిక్తంగా మారింది. పెద్దమ్మగడ్డకు చెందిన హన్మకొండ మెల్‌గిబ్సన్‌కు చెందిన కుటుంబ సభ్యుల సమాధులను కొందరు కూల్చివేయడంతో స్థానికులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కబ్జాదారులకు ఏసీపీ నందిరాంనాయక్, సీఐ వంత పాడుతున్నారని, వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాధులను కూల్చిన వారిపై అట్రాసిటీ కేసు లు పెట్టాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ మెల్‌గిబ్సన్ తన వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో గొంతు కోసుకుని, రోడ్డుపైనే బైఠాయించి, ఆందోళన చేశాడు. రక్షణగా ఉండాల్సిన పోలీసులే భూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి

హనుమకొండ, సెప్టెంబర్ 20 : బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 28 వరకు జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో లలితాదేవి, చైల్డ్ వెల్ఫేర్ సభ్యుడు రాజేంద్రప్రసాద్, ఐసీపీఎస్ ఇన్‌చార్జి అధికారి ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మానిక, శిశుగృహ మేనేజర్ నగేశ్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల అందజేత

ఐనవోలు, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల, వెంకటాపురం జడ్పీ పాఠశాలలో దాతలు విద్యార్థులకు క్రీడా టీషర్ట్స్‌ను బహూకరించినట్లు హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రమేశ్ తెలిపారు. ఐనవోలు జడ్పీ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన సముద్రాల సమ్మయ్య 20 మంది విద్యార్థులకు రూ.10 వేల విలువైన దుస్తులను అందజేశారు. వెంకటాపురం మాజీ సర్పంచ్ గొకే రేణుక-శ్రీనివాస్ 20 మంది విద్యార్థులకు రూ.8500 విలువైన క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సతీశ్, సునీల్, రాజు పాల్గొన్నారు.

చెస్ పోటీల పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 20 : వరంగల్ జిల్లా చదరంగ సమైక్య ఆధ్వర్యంలో ఈ నెల 22న హనుమకొండ టీటీడీలో జరిగే అండర్-15 చెస్ ఎంపిక పోటీల పోస్టర్లను ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ క్రీడాకారులు చెస్ బోర్డు, బర్త్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 9059522986 నంబర్‌రో సంప్రదించాలని కోరారు.

పని ఒత్తిడి భరించలేం..

- డిజిటల్ క్రాప్ సర్వేలో అనేక ఇబ్బందులు
- జిల్లా వ్యవసాయ అధికారికి ఏఈవోల వినతి

వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఈవోలు

హనుమకొండ, సెప్టెంబర్ 20 : వ్యవసాయ శాఖలో కొత్తగా అమలు చేయబోతున్న డిజిటల్ క్రాప్ సర్వేలో అనేక ఇబ్బందులు ఉన్నాయని, ఈ సర్వే తమపై మరో పిడుగు లాంటిందని ఏఈవోలు అంటున్నారు. శుక్రవారం జిల్లాలోని ఏఈవోలు మూకుమ్మడిగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్‌ను కలిసి డిజిటల్ క్రాప్ సర్వే చేయడంలో ఉండే ఇబ్బందులపై వినతిపత్రం అందజేశారు. రైతులకు అవగాహన సదస్సులు, వ్యవసాయ సంబంధ పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఏఈవోల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడు సంవత్సరాలుగా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదంటే ఏఈవోలపై నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతున్నదన్నారు. సుమారు 5 నుంచి 6 రెవెన్యూ గ్రామాలకు, 6,500 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈవో మాత్రమే ఉన్నారని, శాఖలో 49 రకాల రెగ్యులర్ విధులే కాకుండా ప్రభుత్వ ఇతర శాఖల్లో ప్రత్యేకాధికారులుగా సేవలందిస్తున్నామని, పని ఒత్తిడి తట్టుకోలేక చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏఈవోల సమస్యలను పరిశీలించి ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరిని గ్రామ వ్యవసాయ సహాయకుడి(వీఏఏ)ని నియమించాలని కోరారు. డిజిటల్ పంటల సర్వే చేయడం రిస్క్‌తో కూడుకుని ఉందని, మహిళా అధికారులు ఒంటరిగా ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరగలేరన్నారు. అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తేనే సర్వే సాధ్యమవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ముగిసిన సీఆర్ఎస్ బృందం తనిఖీలు

మూడో లైన్, బైపాస్ లైన్ రైలు పట్టాల పరిశీలన

సొరంగ మార్గంలో పట్టాలను తనిఖీ చేస్తున్న అధికారి మాధవి

కాజీపేట, సెప్టెంబర్ 20 : కాజీపేట- హసన్‌పర్తి రోడ్డు, కాజీపేట- వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య నూతనంగా నిర్మించిన మూడో లైన్, బైపాస్ లైన్ రైలు పట్టాల తనిఖీ ముగిసింది. శుక్రవారం సేఫ్టీ అధికారులతో కలిసి రైల్వే సీఆర్ఎస్ అధికారి మాధవి క్షుణ్ణంగా పరిశీలించారు. చాలా చోట్ల లోపాలను గుర్తించి సరి చేయించాలని డివిజన్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. కాజీపేట-హసన్‌పర్తి రోడ్డులో కోమటిపల్లి సమీపంలో నిర్మించిన 342 మీటర్ల సొరంగ మ